మీసేవ ప్రారంభించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

మీ సేవ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

జైనూర్, జూలై 15 : మండలంలోని ఊషేగాం గ్రామానికి చెందిన కుమ్ర రేణుక భగవంతరావ్‌కు మంజూరైన మీసేవ (సీఎస్సీ) కేంద్రం జైనూర్‌లో ఏర్పాటు చేయగా, సోమవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు కుమ్ర రేణుక, జైనూర్ మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కొడప మోతుబాయి, కుమ్ర సుమిత్ర బాయి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవరావ్, సహకార చైర్మన్ కొడప హన్మువపటేల్, సర్పంచుల సంఘం మాజీ మండలాధ్యక్షుడు మడావి భీమ్‌రావ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు కుమ్ర భగవంతరావ్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

ఎంపీ నగేశ్‌కు సన్మానం

గోలేటిలో ఎంపీ గోడం నగేశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

రెబ్బెన, జూలై 15 : మండలంలోని గోలేటిలో ఆదిలాబాద్ ఎంపీ నగేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావును ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గులబం చక్రపాణి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక కిరణ్‌కుమార్, కోశాధికారి మైలారపు సుగుణాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు జెల్లిపల్లి ప్రకాశ్, భోనగిరి అశోక్, మైలారపు అశోక్, అల్లాడి విశ్వేశ్వర్, సిరిపురం శేఖర్, గులబం శ్రీనివాస్, చిలువేరు రమేశ్, సిద్దంశెట్టి లోకేశ్, చంద్రశేఖర్, నామసాని రాజు, రాచర్ల సురేశ్, మైలారపు రవీందర్, గణపురం దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అధికారులు, నాయకులు

- 'నమస్తే' ఎఫెక్ట్

మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

తాండూర్, జూలై 15 : వనమహోత్సవం అంటూ మండల కేంద్రంలో 15 రోజుల క్రితం తవ్విన గుంతల్లో సోమవారం అధికారులు, నాయకులు మొక్కలు నాటారు. 'గుంతలు సరే.. మొక్కలేవి?' అని ఆదివారం 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. దీంతో ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ స్తంభం తొలగించరూ..!

నీసీ రోడ్డు మధ్యలోనే ఉన్న విద్యుత్ స్తంభం

భీమారం, జూలై 15 : భీమారం మండలం కొత్తపల్లి ఎస్సీ కాలనీలోని నీసీ రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. అధికారుల అవగాహనా రాహిత్యంతో స్తంభం ఉండగానే నీసీ రోడ్డు నిర్మించారని పేర్కొన్నారు. అయితే ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో అంబులెన్స్, గర్భిణుల కోసం వాహనాలు రాక ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నదని వాపోతున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ స్తంభం తొలగించాలని కోరుతున్నారు.

ఐకేపీ ఆఫీస్‌లో మందు పార్టీపై విచారణ

కన్నెపల్లి : విచారణ చేస్తున్న ఎంపీడీవో గంగారాం

కన్నెపల్లి, జూలై 15 : భీమిని మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో గంగారాం విచారణ చేపట్టారు. ఇటీవల ఐకేపీ కార్యాలయంలో మందు పార్టీ చేసుకున్నారని పత్రికల్లో వచ్చిన వార్తలపై కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ జరిపినట్లు ఆయన పేర్కొన్నారు. విచారణ అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు తెలిపారు.

మంచిర్యాల అర్బన్ : బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ ఇంటి ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు, మంచిర్యాల ఎమ్మెల్యే పీఏకు మెమోరాండం

కాగజ్‌నగర్‌లో ర్యాలీ తీస్తున్న అంగన్‌వాడీలు

- అంగన్‌వాడీల డిమాండ్
- మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్యేల ఇంట్లో ఎదుట ధర్నా

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

మంచిర్యాల అర్బన్, జూలై 15 : అంగన్‌వాడీ ఉద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ యూనియన్ (సీఐటీయూ) మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భానుమతి, రాజమణి డిమాండ్ చేశారు. తెలంగాణ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ తీశారు. ముగ్గురు ఎమ్మెల్యేల ఇంట్లో ఎదుట ధర్నా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని కోరారు. రూ.26 వేల వేతనం, ప్రమోషన్లు , రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్, ప్రమాదబీమా, టీఏ, డీఏలు, పీఎఫ్ తదితర సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ కోరారు.

సిర్పూర్ ఎమ్మెల్యే ఇంటి ఎదుట ధర్నా

కాగజ్‌నగర్, జూలై 15 : కాగజ్‌నగర్ పట్టణంలో అంగన్‌వాడీలు ర్యాలీ తీసి, సర్‌సిల్క్ కాలనీలోని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు ఇంటి ఎదుట ధర్నా చేశారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో మాజీ జడ్పీటీసీ పాల్వాయి సుధాకర్ రావుకు వినతిపత్రం అందించారు. సీఐటీయూ పట్టణ ప్రాజెక్టు అధ్యక్షురాలు మాచర్ల వినోద, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి త్రివేణి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

'అమ్మ మాట-అంగన్ వాడీ బాట'

జిల్లాలో సోమవారం అమ్మ మాట-అంగన్ వాడీ బాట కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, అధికారుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు తీశారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. ఆటపాటలతో కూడిన విద్యతో పాటు, పౌష్టికాహారం అందిస్తున్న విధానాన్ని వివరించారు.

- మంచిర్యాల అర్బన్/పెంచికల్ పేట్/నస్పూర్/దండేపల్లి/రామకృష్ణాపూర్/వాంకిడి/భీమారం, జూలై 14

మంచిర్యాల అర్బన్ : ర్యాలీ తీస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

పెంచికల్ పేట్ : సంజీవనగర్‌లో ర్యాలీ..

- మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఏసీసీ-2, 3 అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ జోగుల శ్రీలత సదానందం, అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, ఎన్ పద్మ తదితరులు పాల్గొన్నారు.
- పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని సంజీవ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రం నుంచి ప్రధాన వీధుల గుండా ఐసీడీఎస్ పీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ అహ్మద్, అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.
- నస్పూర్‌లోని ఎన్టీఆర్ నగర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ సులోచనా దేవి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. 20వ తేదీ వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కౌన్సిలర్ ప్రభాకర్, ఐకేపీ గ్రూపు సభ్యులు శారద, సవిత, అమూల్య, ఆయాలు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.
- దండేపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ-2 కేంద్రంలో ఐసీడీఎస్ సీడీపీవో రేష్మా ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.
- కాత్వనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు విద్యానగర్ ప్రాంతంలో స్థానిక కౌన్సిలర్ రామిడి ఉమాదేవి కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బీ అనిత, ఆర్పీ మంజుల, పిల్లలు, తల్లిదండ్రులు, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.
- భీమారం మండలంలోని జడ్పీ పాఠశాల విద్యార్థులు సోమవారం సాయంత్రం ర్యాలీ తీశారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి చిన్న య్య, ఎంపీడీవో రాధారాథోడ్, ఎంపీవో శ్రీపతి బాపురావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.
- వాంకిడి మండల కేంద్రంలో సీడీపీవో ఆధ్వర్యంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులతో కలిసి సీడీపీవో రెబ్కా ప్రధాన వీధుల్లో ర్యాలీ తీశారు. చిన్న పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని కోరారు.

ఆర్టీసీ కార్గో ఏజెంట్లకు దరఖాస్తు చేసుకోండి

మంచిర్యాలటౌన్, జూలై 15 : టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ (కార్గో)లో ఏజెంట్లుగా పని చేసేందుకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆదిలాబాద్ రీజియన్ ఆర్టీసీ కార్గో మేనేజర్ ఎన్ సదాశివ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రాలు, మండల, పెద్ద గ్రామాల్లో కార్గో సెంటర్లను ఏర్పాటుచేయాలని సంస్థ నిర్ణయం తీసుకున్నదని పేర్కొన్నారు. అభ్యర్థులు కంప్యూటర్, ప్రింటర్ తదితర సామగ్రి అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నియమితులైన వారికి బుకింగ్స్‌పై 12 శాతం కమీషన్, రిసీవింగ్ పార్సిళ్లపై ఒక్కోదానికి హ్యాండ్లింగ్ చార్జెస్ రూ.10 ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు వివరాల కోసం సేల్స్ టీం లీడర్ సాయన్న 91542 98553, సేల్స్ టీం సభ్యుడు కే మహేశ్వర్ 91542 98541 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆత్మీయ సమ్మేళనం

హాజీపూర్, జూలై 15 : హాజీపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆత్మీయ సమ్మేళనం సోమవారం మండలంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. గో ఆధారిత రైతు మిత్ర సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ హాజ రై, మాట్లాడారు. రైతులు క్రిమిసంహారక మందులు వాడడం వల్ల భూమి, నీరు, గాలి, పర్యావరణం కలుషితమవుతున్నాయన్నారు. మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఎఫ్‌పీఎస్ అధ్యక్షుడు మాధవరపు వినయ్ ప్రకాశ్‌రావ్, సలహాదారు గోనే శ్యామ్ సుందర్‌రావు, నాబార్డ్ డీడీ అబ్దుల్ రవూఫ్, డైరెక్టర్లు శ్రీనివాస్ రావు, శంకర్, తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

మొహర్రం ఉత్సవాలు

రెబ్బెన, జూలై 15: మండలంలోని పుంజుమేరగూడలోని భువమ్మతల్లి దేవస్థానం వద్ద చిన్న సరిగెత్తు సందర్భంగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. నికోడే శ్రీకాంత్, నిమ్మాజీ, భగవాన్, రాకేశ్, వెంకటి, రాజు, అనీష్, చింటు, కాంతారావు, భీంరావ్ తదితరులున్నారు.

దహెగాం, జూలై 15 : మండలంలో పీరీల ఊరేగింపు నిర్వహించారు. దహెగాం, ఒట్లగూడ, ఒడ్డుగూడ, గిరివెల్లి, కొంచవెల్లి, పీపీరావు కాలనీ, హత్తిని, బీట్రా, రాళ్లగూడ, కోత్మీర్, ఇట్యాల, గొర్రెగుట్ట గ్రామాల్లో పీరీల బప్పువద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పెంచికల్ పేట్, జూలై 15 : మండలంలోని ఎల్లూరు, ఎల్కపల్లి, చేడువాయి, కొండపల్లి గ్రామాల్లో పీరీల ఊరేగింపు నిర్వహించారు. సాజిద్, చోటు, అశ్రఫ్, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

రజకుల సంక్షేమానికి తోడ్పడాలి

మందమర్రి, జూలై 15 : రజక వృత్తిదారుల సంక్షేమానికి తోడ్పాటు అందించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మందమర్రి పట్టణం పాలచెట్టు సమీపంలోని వారసంత ఆవరణలో సోమవారం రజక వృత్తిదారుల సంఘం సమావేశం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మందమర్రి మున్సిపాలిటీలో పనులు ప్రారంభించిన ఆధునిక వాషింగ్ ప్లాంట్‌ను పూర్తిచేసి, అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. సామాజిక భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. అనంతరం సంఘం పట్టణాధ్యక్షుడిగా ఎన్నికైన గంగరాజుల రాంచందర్‌కు నియామక పత్రం అందజేశారు. సంఘం సీనియర్ నాయకుడు సంగెం హన్మంతు, జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు ముష్కుర చందర్, భాగ్య, పట్టణ నాయకులు బండి పాపయ్య, నర్సయ్య, రామకృష్ణాపూర్ నాయకులు రాజేశ్వరి, రజిత, పెనుగొండ సమ్మయ్య, రాములు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

నస్పూర్, జూలై 15 : పర్యావరణ రక్షణ, వాతావరణ సమతుల్యతను కాపాడడాన్ని ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్, సింగరేణి శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. వన మహోత్సవంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు 20 లక్షలు, సింగరేణి సంస్థకు 7 లక్షలు, అటవీ శాఖకు 9 లక్షలు, మున్సిపాలిటీలకు 7.50 లక్షలు, ఇతర శాఖలకు లక్ష మొక్కలు లక్ష్యంగా నిర్దేశించినట్లు కలెక్టర్ వివరించారు.

పోస్టర్ ఆవిష్కరణ

కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతీలాల్, డీఈవో యాదయ్య, సైన్స్ అధికారి మధుబాబు, అధికారులతో కలిసి 6వ ఎడిషన్ ఇం టింటా ఇన్నోవేటర్-2024 పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా ఇన్నోవేటర్-2024 ద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజా ఉపయోగకరమైన ఆ విష్కరణలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గొప్పవాటిని ఎంపిక చేసి ఆగస్టు 15 సందర్భంగా సంబంధిత అవార్డు ప్రదానం చేస్తామని వివరించారు. దరఖాస్తులను ఆగస్టు 3వ తేదీలోగా నేరుగా వాట్సాప్ నంబర్ 910 0678543కు పంపించవచ్చని సూచించారు.

వరి నాట్లు షురూ..

దహెగాం, జూలై 15 : దహెగాం మండలంలో రైతులు వానకాలం వరినాట్లు ప్రారంభించారు. వర్షాలు సరిగా కురవకపోయినా.. ఇంకా కాలం ఉన్నదన్న ఆశ, బోరుబావులు ఉండడంతో షురూ చేశారు. కేసీఆర్ సర్కారు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో బోర్లు వేసుకొని విద్యుత్ సౌకర్యం పొందారు. దహెగాంతో పాటు, లగ్గాం, చౌక, ఒడ్డుగూడ, చిన్నరాస్పల్లి, గెర్రె, గిరివెల్లి, ఖర్జీ, చంద్రపల్లి, కొంచవెల్లి, బ్రహ్మన్‌నగర్, కల్వాడ, పీపీరావుకాలనీ, హత్తిని, ఐనం తదితర గ్రామ పంచాయతీల్లో బోరుబావుల కింద వరి సాగుచేస్తున్నారు.

కొంచవెల్లిలో నాట్లువేస్తున్న రైతులు

మురుగునీటి సమస్య పరిష్కరించాలి

లక్షెట్టిపేట, జూలై 15 : మున్సిపాలిటీలోని 9వ వార్డులో మురుగునీటి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. రోడ్డుపైకి మురుగునీరు వస్తున్నదని మున్సిపల్ కార్యాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో సోమవారం ఇంటి పన్ను వసూలుకు వచ్చిన సిబ్బందిని కాలనీవాసులు అడ్డుకున్నారు. సమస్య పరిష్కరించే వరకు పన్ను చెల్లించబోమని స్పష్టం చేశారు. విషయం తెలుసుకున్న కమిషనర్ కల్లెడ రాజశేఖర్.. అక్కడికి వచ్చి, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వార్డు నాయకులు కాలనీవాసులు ఆయిల్ల విజయ్, అడ్లూరి సతీశ్, ఇమ్మయ్య, కాంతయ్య, మడిపల్లి స్వామి, ఐల్ల రాజలింగు, శ్రీనివాస్, దర్శనాల వంశీ, సంతోష్, సన్నీ, సామ్యూల్, డిన్ను, రవీందర్, బాబీ, లచ్చన్న, తిరుపతి తదితరులున్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సమస్య వివరిస్తున్న కాలనీ వాసులు

గుడిరేవులో గోరింటాకు వేడుకలు

దండేపల్లి, జూలై 15 : దండేపల్లి మండలం గుడిరేవు ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు నిర్వహించారు. హెచ్ఎం బొలిశెట్టి బుచ్చన్న గోరింటాకు ఆవశ్యకతను వివరించారు. ఉపాధ్యాయురాలు కల్పన, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, విద్యార్థులు తదితరులున్నారు.

ప్రవేశ పరీక్షలో విద్యార్థి ప్రతిభ

నస్పూర్, జూలై 15 : కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో నిర్వహించిన సెంట్రల్ యూనివర్సిటీస్ ఎంట్రెన్స్ టెస్ట్‌లో మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఫైనలియర్ విద్యార్థిని టీ సమత ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ సుమతి తెలిపారు. జనరల్‌లో 5వ ర్యాంక్ సాధించి, ఈ నెల 12న జరిగిన కౌన్సెలింగ్‌లో హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయంలో ఎంఏ తెలుగులో సీటు సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థినిని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ శివలీల, స్వప్న, అధ్యాపకులు అభినందించారు.

తైక్వాండో పోటీల్లో ప్రతిభ

నస్పూర్, జూలై 15 : రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ది హ్యాపీ స్కాలర్ స్కూల్ విద్యార్థి కృషిత్ ఎంపికైనట్లు కరస్పాండెంట్ విక్రమ్‌రావు తెలిపారు. మంచిర్యాలలోని ట్రినిటీ స్కూల్‌లో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. విద్యార్థిని సోమవారం ఉపాధ్యాయులు పాఠశాలలో అభినందించారు.

దరఖాస్తు చేసుకోవాలి

కాసిపేట, జూలై 15 : కాసిపేట మండలంలోని గొల్ల కుర్మ యాదవ రైతులు గొర్రెల కోసం డీడీగా చెల్లించిన డబ్బు వాపస్ తీసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని పశు వైద్యాధికారి కుర్మ తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాసిపేట పశు వైద్యశాలలో సంప్రదించాలని సూచించారు. అలాగే పశు వైద్యశాలలో గడ్డి జొన్న (సీఎస్‌హెచ్ 24 ఎంఎఫ్) విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి

బెల్లంపల్లి, జూలై 15 : బెల్లంపల్లి మున్సిపాలిటీ 19వ వార్డులో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. వారిలో నాయకులు గౌస్, మహేశ్ తదితరులు ఉన్నారు.

భూమి కేటాయించాలి

తాండూర్, జూలై 15 : జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా తాండూర్‌లోని ఐబీ కేంద్రంలో తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటు చేయాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్, ఎంపీడీవో కార్యాలయాల్లో ఎంపీవో అక్తార్ మోహినొద్దీన్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఏర్పాటుకు అనుకూలమైన స్థలం కేటాయించాలని కోరారు. జాడి పోశం, గొర్రపెల్లి వెంకటేశ్, గొర్పెల్లి విజయ్, దుర్గం లక్ష్మీనారాయణ, దాగాం రాజారాం, దాగాం పాపయ్య, దుర్గం శ్రీనివాస్, జాడి రాంబాబు, నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

శ్రీరాంపూర్, జూలై 15 : శ్రీరాంపూర్ ఉజ్వల హైస్కూల్ విద్యార్థులకు సోమవారం ఎస్ఐ సంతోష్ సైబర్ మోసాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, నేరాలు, ఆత్మహత్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీం, ఈవ్‌టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

అధికారిపై చర్యలు తీసుకోవాలి

కాగజ్‌నగర్, జూలై 15 : కాగజ్‌నగర్ మండలం చింతగూడ పంచాయతీ పరిధిలో అక్రమంగా నిర్మించిన ఇంటికి నంబర్ కేటాయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు నరేశ్ డిమాండ్ చేశారు. కోయవాగు సరిహద్దు నుంచి బలగాల చింతగూడ వెళ్లేదారిలో దాదాపుగా 8 ఎకరాలు కబ్జాకు గురైందని స్పష్టం చేశారు. అక్రమంగా నిర్మించిన ఇంటికి నంబర్ 5-65/3, 5-65/డీ కేటాయించగా, మరో ఇద్దరికి ఇంటి నంబర్ కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసిందని తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

వాంకిడి, జూలై 15 : వాంకిడి మండలం అర్జుగూడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు గుర్నులే నారాయణతో కలిసి ఎస్ఐ సాగర్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, టౌన్ అధ్యక్షుడు అనిల్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దాదాజీ, నాయకులు ముండే దీపక్, సమేల రమేశ్, బీ జైరాం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయురాలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ విడుదల

సీసీసీ నస్పూర్, జూలై 15 : తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇల్లెందులో 21న నిర్వహించే 5వ మహాసభల వాల్‌పోస్టర్‌ను సీసీసీ నస్పూర్ ఇష్టూ కార్యాలయంలో సోమవారం ఐఎఫ్‌టీయూ నాయకులు విడుదల చేశారు. ఈ మహాసభల్లో గత కార్యక్రమాలపై సమీక్ష ఉంటుందని, భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మానందం తెలిపారు. నాయకులు పెద్దాపురం సదానందం, శ్రీనివాస్, సమ్మయ్య, పెద్దాపురం శ్రీనివాస్, మధు, రవి, మహేశ్, సమ్మయ్య, ధామస్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ పేరు పెట్టాలి

లక్షెట్టిపేట,జూలై 15: లక్షెట్టిపేట పట్టణంలోని ఊర్కూర్ చౌరస్తాకు అంబేద్కర్ పేరు పెట్టాలని కోరుతూ ఆ సంఘం సభ్యులు సోమవారం పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై రారున్న మున్సిపల్ సమావేశంలో చర్చించి, తీర్మానించాలని కోరారు. సంఘం పట్టణాధ్యక్షుడు తొగరి రాజు, నాయకులు దమ్మ నారాయణ, మాలెం చిన్నయ్య, బైరం రవి, లింగన్న, అల్లంపల్లి రమేశ్, నరేశ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ ఏర్పాటు చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 15 : మండలంలోని రాజుర గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ దాసరి వేణుకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ గ్రామస్థులు బొట్టుపల్లి గోపాల్, అశోక్, కే.శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

కెరమెరి, జూలై 15 : అమ్మ ఆదర్శ పాఠశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మండల నోడల్ అధికారి ఆడే ప్రకాశ్ అన్నారు. సోమవారం మండలంలోని కేజీబీవీలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి మీనా, సిబ్బంది ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | **రామకృష్ణాపురం శాఖ**
Qr No.C-05 & C-06, A జోన్,
రామకృష్ణాపురం,మంచిర్యాల జిల్లా-504301
భారత ప్రభుత్వ రంగ సంస్థ

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}

దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామకృష్ణాపురం శాఖ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో